www.prajaprerana.co.in
RNI : APTEL/26/A3850

# ప్రజా ప్రేరణ న్యూస్

prajaprerana.2026@gmail.com

నిజం | నిష్పక్షపాతం | ప్రజా ప్రేరణ

సంపుటి : 01 సంచిక : 91 ప్రకాశం ఆదివారం 30 -08 -2026 ప్రకాశం నుంచి ప్రచురణ పబ్లిషర్ :కుందురు శ్రీనివాసరెడ్డి పేజీలు: 4 వెల : 2/-

olume : 01 Issue : 91 PRAKASAM 30 -08-2026 Publisher : KUNDURU SRINIVASA REDDY Pages :4 Rs : 2/-

# వెలిగొండపై పోరాటం కొనసాగిస్తాం..

### నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం..

### ప్రాజెక్టు నిర్మాణంలో వైఎస్సార్ పాత్రను గుర్తు చేసుకుంటూ పాలాభిషేకం..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 29, (ప్రజా ప్రేరణ) :**

మార్కాపురం జిల్లా,వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం, ఇప్పటివరకు జరిగిన పనులు, నిర్వాసితుల సమస్యలు, వారికి అందాల్సిన పరిహారం తదితర కీలక అంశాలపై శనివారం మార్కాపురంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, దర్శి శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎర్రగొండపాలెం శాసనసభ్యుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు, కేపీ నాగార్జునరెడ్డి, కేపీ కొండారెడ్డి, జంకె వెంకటరెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. నిర్వాసితుల సమస్యలపై ప్రధానంగా చర్చ,,వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు, ఇళ్లు, జీవనాధారాలను త్యాగం చేసిన నిర్వాసితుల సమస్యలను నాయకులు ప్రధానంగా ప్రస్తావించారు. అర్హత ఉన్న ప్రతి నిర్వాసిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.పరిహారం, పునరావాసం, ఇళ్ల ఖాళీ చేయింపు వంటి అంశాల్లో నిర్వాసితులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రాజెక్టు కోసం ప్రజలు చేసిన త్యాగాలను గుర్తించి, వారికి అందాల్సిన ప్రయోజనాలను పూర్తిస్థాయిలో కల్పించాలని స్పష్టం చేశారు.నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని తాటిపర్తి చంద్రశేఖర్ స్పష్టం చేశారు. నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.వెలిగొండ నిర్మాణంలో వైఎస్సార్ కీలక పాత్ర,,వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించిన పనులను వేగవంతం చేయడంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందని గుర్తు చేశారు. ప్రాజెక్టు నిర్మాణం ద్వారా ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంతో పాటు కరువు ప్రభావిత ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించాలన్న లక్ష్యంతో ఆయన ముందుకు సాగారని తెలిపారు.ప్రాజెక్టు నిర్మాణంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన కృషిని ప్రజలు ఎన్నటికీ మరచిపోరని నాయకులు అన్నారు.వైఎస్సార్‌కు పాలాభిషేకం,,విలేకరుల సమావేశం అనంతరం వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.వెలిగొండ ప్రాజెక్టు 82 శాతం మేర పూర్తయ్యే స్థాయికి తీసుకెళ్లడంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని నాయకులు పేర్కొన్నారు. ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ,




వెలిగొండ ప్రాజెక్టు విషయంలో రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను వక్రీకరించకుండా, వాస్తవాలను ప్రజల ముందుంచాలని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో వివిధ ప్రభుత్వాల పాత్ర ఉన్నప్పటికీ, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో పనులకు గణనీయమైన ఊపొచ్చిందని పేర్కొన్నారు.క్రెడిట్ కంటే నిర్వాసితులే ముఖ్యం,,వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి ఎవరు ఎంత కృషి చేశారనే అంశంపై రాజకీయ వివాదాలు కొనసాగించడం కంటే, ప్రస్తుతం ప్రాజెక్టుతో ముడిపడిన సమస్యలను పరిష్కరించడమే ముఖ్యమని నాయకులు అన్నారు.ముఖ్యంగా ప్రాజెక్టు కోసం సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి పరిహారం అందించడంతో పాటు, పునరావాస ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ప్రాజెక్టు పనులను పూర్తిచేయడంతో పాటు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నాయకులు స్పష్టం చేశారు.మార్కాపురంలో జరిగిన సమావేశానికి జిల్లా స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు హాజరయ్యారు. డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మ, తాటిపర్తి చంద్రశేఖర్, అన్నా రాంబాబు, కేపీ నాగార్జునరెడ్డి, కేపీ కొండారెడ్డి, జంకె వెంకటరెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొని వెలిగొండ ప్రాజెక్టు, నిర్వాసితుల సమస్యలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.వెలిగొండ ప్రాజెక్టు పూర్తితో పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజలకు సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్న నాయకులు, అదే సమయంలో ప్రాజెక్టు కోసం త్యాగాలు చేసిన నిర్వాసితుల కుటుంబాలకు న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన నిలబడి పోరాటాన్ని కొనసాగిస్తామని నాయకులు తేల్చిచెప్పారు.











# వెలిగొండకు చంద్రబాబు చేసిందేమీ లేదు..



### ప్రాజెక్టు పనుల్లో 75 శాతం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే పూర్తి..

### ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, ఫీడర్ కాలువలు పూర్తికాకుండానే ప్రారంభోత్సవం ఎలా?..

### ప్రస్తుతం రూ.1,300 కోట్లతో ఏం చేశారో ప్రభుత్వం చెప్పాలి..

### మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి..



**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 29, (ప్రజా ప్రేరణ) :** వెలిగొండ ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొత్తగా చేసిందేమీ లేదని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కేపీ కొండారెడ్డి విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన పనులు ఇప్పటికే గత ప్రభుత్వాల హయాంలోనే జరిగాయని, ముఖ్యంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ప్రాజెక్టు పనులు గణనీయంగా ముందుకు సాగాయని తెలిపారు. మొత్తం పనుల్లో సుమారు 75 శాతం పనులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే పూర్తయ్యాయని పేర్కొన్నారు.మార్కాపురంలో వెలిగొండ ప్రాజెక్టుపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేపీ కొండారెడ్డి మాట్లాడుతూ, పశ్చిమ ప్రకాశం ప్రజల దశాబ్దాల కల అయిన వెలిగొండ ప్రాజెక్టు చరిత్రను వక్రీకరించి, మొత్తం ఘనతను ఒక్క ప్రభుత్వానికే ఆపాదించడం సరికాదన్నారు. ప్రాజెక్టు కోసం ఏ ప్రభుత్వం ఎప్పుడు నిర్ణయాలు తీసుకుంది, ఎంత మేరకు పనులు చేపట్టింది, ఎంత నిధులు ఖర్చు చేసింది అనే వివరాలను ప్రజల ముందుంచితే వాస్తవాలు స్పష్టమవుతాయని అన్నారు.వైఎస్ఆర్ హయాంలోనే వేగం,,వెలిగొండ ప్రాజెక్టుకు గతంలో అనేక ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్నప్పటికీ, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రాజెక్టు నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యం లభించిందని కేపీ కొండారెడ్డి తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన కీలక పనులు చేపట్టి, నిర్మాణాన్ని వేగవంతం చేశారని చెప్పారు.వెలిగొండ ప్రాజెక్టు పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించాలనే లక్ష్యంతో రూపొందించబడిందని, ఈ ప్రాజెక్టు కోసం అనేక సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. అలాంటి ప్రాజెక్టు విషయంలో రాజకీయ ప్రచారానికి ప్రాధాన్యం ఇవ్వకుండా, పూర్తిస్థాయి ప్రయోజనాలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఏమైంది?,,వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం ముందుగా పరిష్కరించాలని కేపీ కొండారెడ్డి డిమాండ్ చేశారు. ప్రాజెక్టు కోసం త్యాగాలు చేసిన కుటుంబాలకు న్యాయం చేయకుండా ప్రాజెక్టు పూర్తయిందని చెప్పడం సమంజసం కాదన్నారు.నిర్వాసితులకు పునరావాసం, పునరావాస పరిహారం, ఇళ్లు, తాగునీరు, రహదారులు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలు విషయంలో ప్రభుత్వం స్పష్టమైన వివరాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు.ప్రాజెక్టు కోసం తమ భూములు, ఇళ్లు వదులుకుంటున్న కుటుంబాలకు ముందుగా న్యాయం చేసి, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించిన తర్వాతే మిగిలిన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు.ఫీడర్ కాలువలు పూర్తయ్యాయా?,,వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటిని ఆయా ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన ఫీడర్ కాలువలు, అనుబంధ కాలువల పరిస్థితిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కేపీ కొండారెడ్డి ప్రశ్నించారు.ప్రధాన ప్రాజెక్టు నిర్మాణం ఒక దశ అయితే, ఆ నీటిని రైతుల పొలాలకు చేర్చే కాలువలు, పంపిణీ వ్యవస్థలను పూర్తి చేయడం మరో కీలకమైన దశ అని తెలిపారు. కేవలం ప్రాజెక్టు ప్రారంభోత్సవం నిర్వహించడం వల్ల రైతులకు వెంటనే నీరు అందదని, నీటి సరఫరాకు అవసరమైన అన్ని అనుబంధ పనులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావాల్సి ఉందన్నారు.వెలిగొండ నీరు ఎక్కడి నుంచి ఎక్కడికి చేరుతుంది, ఏ ప్రాంతాలకు ఎంత నీరు అందుతుంది, ఫీడర్ కాలువలు ఎంత మేర పూర్తయ్యాయి, ఇంకా ఎన్ని పనులు మిగిలి ఉన్నాయి అనే అంశాలపై ప్రభుత్వం సమగ్ర నివేదికను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.రూ.1,300 కోట్లతో ఏం చేశారు?,,ప్రస్తుతం సుమారు రూ.1,300 కోట్లతో ప్రభుత్వం చేపట్టిన పనులేమిటో ప్రజలకు వివరించాలని కేపీ కొండారెడ్డి డిమాండ్ చేశారు. గతంలోనే ప్రాజెక్టులో పెద్ద మొత్తంలో పనులు పూర్తయిన నేపథ్యంలో, ప్రస్తుత ప్రభుత్వం చేసిన పనులు, వాటికి ఖర్చు చేసిన నిధులు, పూర్తయిన నిర్మాణాలు, ఇంకా మిగిలిన పనుల వివరాలను బహిరంగంగా వెల్లడించాలని కోరారు.ప్రభుత్వ నిధులు ప్రజల సొమ్ము అని, వాటిని ఏ పనులకు ఎంత మేర ఖర్చు చేశారనే వివరాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాజెక్టు చరిత్రను పక్కన పెట్టి, ఇటీవల చేపట్టిన కార్యక్రమాలకే మొత్తం క్రెడిట్ దక్కేలా ప్రచారం చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు.ఘనత ఎవరిదో చరిత్ర చెబుతుంది అంటున్నా కేపీ కొండారెడ్డి,,వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం ఒక్కరోజులో జరిగిన వ్యవహారం కాదని, దశాబ్దాల కృషి, ప్రజా ఉద్యమాలు, ప్రభుత్వ నిర్ణయాలు, నిధుల కేటాయింపులతో ప్రాజెక్టు ఈ స్థాయికి వచ్చిందని కేపీ కొండారెడ్డి అన్నారు.ఏ ప్రభుత్వం ఎంత పని చేసింది, ఏ ముఖ్యమంత్రి హయాంలో ఎన్ని నిధులు కేటాయించారు, ఎన్ని పనులు పూర్తయ్యాయి, ప్రస్తుతం ఇంకా ఎన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయి అనే వివరాలను ప్రభుత్వం శ్వేతపత్రం రూపంలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జరిగిన పనులను విస్మరించడం సరికాదన్నారు.

# వెలిగొండపై బూచేపల్లి కీలక వ్యాఖ్యలు..




"వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రాజెక్టు పూర్తయిందని ఎప్పుడూ చెప్పలేదు"..

"రెండు సొరంగాల నిర్మాణం పూర్తి చేశాం.. మిగిలిన పనులు పూర్తికావాల్సిందే"..

"వెలిగొండకు మహానేత వైఎస్ఆర్ సంకల్పం.. జగన్ హయాంలో కీలక పనులు"..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 29, (ప్రజా ప్రేరణ) :**

మార్కాపురం జిల్లా,వెలిగొండ ప్రాజెక్టుపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య కొనసాగుతున్న రాజకీయ విమర్శలకు వైఎస్సార్‌సీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి స్పందించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో వెలిగొండ ప్రాజెక్టు పూర్తిగా పూర్తయిందని తాము ఎక్కడా చెప్పలేదని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం హయాంలో అత్యంత కీలకమైన రెండు సొరంగాల నిర్మాణాన్ని పూర్తి చేశామని, ప్రాజెక్టులో ఇంకా మిగిలిన పనులు పూర్తికావాల్సి ఉందని తెలిపారు.మార్కాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ, వెలిగొండ ప్రాజెక్టు దశాబ్దాలుగా పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల ఆకాంక్షగా ఉందన్నారు. సాగునీరు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో రూపొందించిన ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.మహానేత సంకల్పంతో శ్రీకారం,,వెలిగొండ ప్రాజెక్టుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బలమైన సంకల్పంతో ముందుకు తీసుకెళ్లారని బూచేపల్లి తెలిపారు. ఆయన హయాంలో ప్రాజెక్టు నిర్మాణానికి ప్రాధాన్యం లభించిందని, అనంతరం వివిధ ప్రభుత్వాల కాలంలో పనులు కొనసాగుతూ వచ్చాయని పేర్కొన్నారు.ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన సొరంగాల పనులు పూర్తిచేయడం ద్వారా నీటిని ప్రాజెక్టు పరిధిలోకి తీసుకురావడానికి అవసరమైన ప్రధాన మౌలిక వసతుల్లో ముఖ్యమైన దశను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు.రెండు సొరంగాల నిర్మాణం పూర్తి,,వెలిగొండ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన రెండు సొరంగాల నిర్మాణ పనులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పూర్తయ్యాయని బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు.2024 మార్చి 6న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండో సొరంగాన్ని జాతికి అంకితం చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఆ సందర్భంగా వెలిగొండ ప్రాజెక్టు ద్వారా 30 మండలాల్లో సుమారు 15.25 లక్షల మందికి తాగునీటి ప్రయోజనం, 4.47 లక్షల ఎకరాలకు సాగునీటి ప్రయోజనం కలుగుతుందని వెల్లడించిన విషయాన్ని ప్రస్తావించారు.వెలిగొండ ప్రాజెక్టులో రెండు సొరంగాల నిర్మాణం సాధారణమైన పని కాదని, అత్యంత క్లిష్టమైన నిర్మాణ ప్రక్రియను పూర్తి చేసి ప్రాజెక్టులో కీలక ముందడుగు వేశామని బూచేపల్లి పేర్కొన్నారు."ప్రాజెక్టు పూర్తయిందని చెప్పలేదు",,వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టును పూర్తిగా పూర్తిచేసిందని ఎప్పుడూ చెప్పలేదని బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు."రెండు సొరంగాల పనులను పూర్తి చేశాం. ప్రాజెక్టులో మిగిలిన పనులు కూడా పూర్తికావాల్సి ఉంది. మొత్తం ప్రాజెక్టు పూర్తయిందని మేమెక్కడా చెప్పలేదు" అని ఆయన పేర్కొన్నారు.తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులను, తీసుకున్న నిర్ణయాలను మాత్రమే తాము ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు. ప్రాజెక్టులో ఏ ప్రభుత్వం ఏ పనులు చేపట్టిందనే అంశంపై వాస్తవాలను ప్రజల ముందుంచాల్సిన అవసరం ఉందన్నారు.రాజకీయ విమర్శల కంటే పనులే ముఖ్యం,,వెలిగొండ ప్రాజెక్టు విషయంలో ఎవరు ఏం చేశారనే అంశంపై రాజకీయ విమర్శలు కొనసాగుతున్నాయని బూచేపల్లి అన్నారు.అయితే, ఈ రాజకీయ వాదోపవాదాల కంటే ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని సూచించారు.ప్రాజెక్టులో ఇంకా మిగిలి ఉన్న పనులను వేగంగా పూర్తి చేయాలని, సాగునీరు, తాగునీటి ప్రయోజనాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.రైతుల ప్రయోజనమే అంతిమ లక్ష్యం,,వెలిగొండ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే పశ్చిమ ప్రకాశం ప్రాంత రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని బూచేపల్లి తెలిపారు. కరువు పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్న ప్రాంతాలకు సాగునీరు అందడంతో పాటు, తాగునీటి సమస్యకు కూడా పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు.అందువల్ల ప్రాజెక్టుపై రాజకీయ విమర్శలు, పరస్పర ఆరోపణలు కొనసాగించడం కంటే, మిగిలిన పనులను గుర్తించి వాటిని పూర్తి చేయడంపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని సూచించారు.చరిత్రను ప్రజల ముందుంచాలి,,వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం ఒక్క ప్రభుత్వంతోనే పూర్తయిన వ్యవహారం కాదని బూచేపల్లి పేర్కొన్నారు. దశాబ్దాలుగా వివిధ ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, ప్రజా ఉద్యమాలు, అధికారులు చేపట్టిన చర్యల ఫలితంగానే ప్రాజెక్టు ఈ స్థాయికి చేరిందన్నారు.ఎవరి హయాంలో ఏ పనులు జరిగాయి, ఎంత మేరకు నిర్మాణం పూర్తయింది, ఎన్ని నిధులు ఖర్చయ్యాయి, ప్రస్తుతం ఇంకా ఏ పనులు మిగిలి ఉన్నాయి అనే అంశాలను స్పష్టంగా ప్రజలకు తెలియజేయాలని కోరారు.వెలిగొండ ప్రాజెక్టు విషయంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన పనులను తాము ప్రజలకు వివరిస్తున్నామని, అదే సమయంలో మొత్తం ప్రాజెక్టు ఇంకా పూర్తికావాల్సి ఉందన్న విషయాన్ని కూడా స్పష్టంగా చెబుతున్నామని బూచేపల్లి తెలిపారు."ప్రాజెక్టు పూర్తిచేయడమే లక్ష్యం",,వెలిగొండ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చి, దాని ద్వారా సాగునీరు, తాగునీరు ప్రజలకు అందినప్పుడే పశ్చిమ ప్రకాశం ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష నెరవేరుతుందని బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు.రాజకీయ ప్రయోజనాల కోసం ప్రాజెక్టును ఉపయోగించుకోవడం కంటే, మిగిలిన నిర్మాణ పనులు, కాలువలు, నీటి పంపిణీ వ్యవస్థలు, నిర్వాసితుల సమస్యలు వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు.వెలిగొండ విషయంలో ఎవరి పాత్ర ఎంత అన్నది చరిత్ర, అధికారిక రికార్డులు చెబుతాయని, ప్రస్తుతం అవసరమైనది ప్రాజెక్టును పూర్తిస్థాయిలో పూర్తి చేసి రైతులు, ప్రజలకు నీరు అందించడమేనని బూచేపల్లి స్పష్టం చేశారు.3 అఎజూ




# వెలిగొండపై 'క్రెడిట్ వార్'కు తెరదించాలి..

మూడు దశాబ్దాలుగా సాగుతున్న ప్రాజెక్టుకు అనేక ప్రభుత్వాల కృషి ఉంది..

చంద్రబాబు హయాంలో ఆరు కిలోమీటర్ల సొరంగ మార్గం మాత్రమే పూర్తయింది: అన్నా రాంబాబు..

నిర్వాసితులందరికీ న్యాయం చేయాలి.. అర్హులైన ప్రతి కుటుంబానికి పరిహారం చెల్లించాలని డిమాండ్..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 29, (ప్రజా ప్రేరణ) :**

మార్కాపురం జిల్లా,,వెలిగొండ ప్రాజెక్టు విషయంలో రాజకీయ పార్టీల మధ్య కొనసాగుతున్న ఘనత వివాదానికి తెరదించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత అన్నా రాంబాబు అన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి మూడు దశాబ్దాలుగా అనేక ప్రభుత్వాలు తమ వంతు కృషి చేశాయని, ప్రతి దశలో జరిగిన పనులను పరిగణనలోకి తీసుకోకుండా మొత్తం ప్రాజెక్టు ఘనతను ఒక్క పార్టీ లేదా ఒక్క నాయకుడికి ఆపాదించడం సరికాదని స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన వాస్తవాలను ప్రజల ముందుంచి, మిగిలిన పనులను పూర్తి చేయడంపైనే ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు.వెలిగొండ ప్రాజెక్టు కోసం గతంలో జరిగిన పోరాటాలు, ప్రభుత్వాల ద్వారా చేపట్టిన పనులు, ప్రాజెక్టు నిర్మాణంలో కీలకంగా వ్యవహరించిన వ్యక్తుల పాత్రను ప్రజలు గుర్తించాలని అన్నా రాంబాబు పేర్కొన్నారు. పెద్దలు, బనారెడ్డి, ఉడుము శ్రీనివాసరెడ్డి, జంగయ్యనాయుడు తదితరులు ఇప్పటికే




వెలిగొండ ప్రాజెక్టు చరిత్రకు సంబంధించిన అనేక విషయాలను వెల్లడించారని, వాటిని పరిశీలిస్తే ప్రాజెక్టు ప్రస్థానం ఏ విధంగా సాగిందో స్పష్టమవుతుందని తెలిపారు.1996లో శంకుస్థాపన.. మూడు దశాబ్దాల ప్రస్థానం,,వెలిగొండ ప్రాజెక్టుకు 1996లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయడం వాస్తవమేనని అన్నా రాంబాబు అన్నారు. అయితే ఆ తర్వాత దాదాపు మూడు దశాబ్దాల కాలంలో రాష్ట్రంలో వివిధ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయని గుర్తుచేశారు.చంద్రబాబు నాయుడు పలుమార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారని, మధ్యలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వాలు కూడా రాష్ట్రాన్ని పాలించాయని తెలిపారు. ఆయా ప్రభుత్వాల హయాంలో ప్రాజెక్టు వివిధ దశల్లో ముందుకు సాగిందన్నారు.ఒక ప్రభుత్వం శంకుస్థాపన చేస్తే, మరో ప్రభుత్వం నిర్మాణ పనులను కొనసాగించడం, ఇంకో ప్రభుత్వం కీలకమైన పనులను పూర్తి చేయడం వంటి పరిణామాలతో వెలిగొండ ప్రాజెక్టు ప్రస్తుత దశకు చేరుకుందని వివరించారు. అందువల్ల ప్రాజెక్టు మొత్తం ఘనతను ఒక్కరే తమదిగా చెప్పుకోవడం వాస్తవాలకు విరుద్ధమని స్పష్టం చేశారు.చంద్రబాబు హయాంలో ఆరు కిలోమీటర్ల సొరంగ మార్గమే,,2014 నుంచి 2019 వరకు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వెలిగొండ ప్రాజెక్టులో సుమారు ఆరు కిలోమీటర్ల సొరంగ మార్గం పనులు మాత్రమే పూర్తయ్యాయని అన్నా రాంబాబు ఆరోపించారు.వెలిగొండ ప్రాజెక్టులో సొరంగ మార్గాల నిర్మాణం అత్యంత కీలకమైన పనుల్లో ఒకటని చెప్పారు. అదే సమయంలో ప్రధాన నిర్మాణాలు, ఆనకట్టలు, ఖాళీ ప్రదేశాల నిర్మాణాలు, కాలువలు, భూసేకరణ, నిర్వాసితులకు పరిహారం వంటి అనేక అంశాలు ప్రాజెక్టులో భాగంగా ఉన్నాయని వివరించారు. సుంకేశుల, కాకర్ల ప్రాంతాల్లో చేపట్టాల్సిన పనులు, కాలువల నిర్మాణం, భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లింపు వంటి అంశాలు కూడా ప్రాజెక్టు పూర్తిలో కీలకమైనవేనని పేర్కొన్నారు.అయితే ఈ పనులన్నింటినీ ఒకే ప్రభుత్వం చేపట్టినట్లు చెప్పుకోవడం సరైన పద్ధతి కాదని విమర్శించారు.రూ.7 వేల కోట్లకు పైగా ఖర్చు,,వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి ఇప్పటివరకు వేల కోట్ల రూపాయలు ఖర్చయ్యాయని అన్నా రాంబాబు తెలిపారు. తనకు అందిన వివరాల ప్రకారం ఇప్పటివరకు ప్రాజెక్టుపై సుమారు రూ.7 వేల కోట్లకు పైగా వ్యయం జరిగినట్లు పేర్కొన్నారు.అందులో చంద్రబాబు నాయుడు హయాంలో ఖర్చయిన మొత్తం సుమారు రూ.2,100 కోట్ల పరిధిలోనే ఉందని తెలిపారు. మిగిలిన కాలంలో వివిధ ప్రభుత్వాలు ప్రాజెక్టు పనులకు నిధులు కేటాయించి పనులను కొనసాగించాయని వివరించారు.నిర్వాసితులకు పరిహారం, కాలువల నిర్మాణం, ఇతర అనుబంధ పనులు, ప్రధాన నిర్మాణాలు తదితరాలకు భారీగా నిధులు ఖర్చయ్యాయని చెప్పారు.చంద్రబాబు నాయుడు ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టడం వాస్తవమే. అయితే ఆ తర్వాత దాదాపు మూడు దశాబ్దాలుగా అనేక ప్రభుత్వాలు పనిచేశాయి. ప్రతి ప్రభుత్వం తన పరిధిలో పనులు చేసింది. కాబట్టి మొత్తం ప్రాజెక్టు ఘనతను ఒక్కరే తీసుకోవడం సరికాదు,అని అన్నా రాంబాబు పేర్కొన్నారు.జగన్ హయాంలో రెండు సొరంగ మార్గాల పూర్తి,,వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వెలిగొండ ప్రాజెక్టు పనులపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నా రాంబాబు తెలిపారు. కరోనా మహమ్మారి కారణంగా సుమారు రెండు సంవత్సరాల పాటు ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ పనులను వేగవంతం చేశారని పేర్కొన్నారు.ప్రాజెక్టులో అత్యంత కీలకమైన రెండు సొరంగ మార్గాల పనులను పూర్తి చేసి వాటిని జాతికి అంకితం చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.అయితే జగన్‌మోహన్‌రెడ్డి సొరంగ మార్గాలను జాతికి అంకితం చేశామని మాత్రమే చెప్పారని, ప్రాజెక్టులోని మిగిలిన పనులన్నీ పూర్తయ్యాయని ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేశారు.సొరంగ మార్గాలను జాతికి అంకితం చేశామని చెప్పడం వేరు. మొత్తం ప్రాజెక్టు పూర్తయిందని చెప్పడం వేరు. ఇంకా వేల కోట్ల రూపాయల పనులు మిగిలి ఉన్నప్పుడు ప్రాజెక్టు మొత్తం పూర్తయిందని ఎవరైనా చెప్పడం ఎలా సమంజసం?,అని ప్రశ్నించారు.సొరంగాలు ప్రారంభించడం తప్పయితే.. నీళ్లు విడుదల చేయడం కూడా తప్పే,, జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రెండు సొరంగ మార్గాలను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయడాన్ని తెలుగుదేశం పార్టీ నేతలు విమర్శించడం సరికాదని అన్నా రాంబాబు అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సొరంగ మార్గాలను ప్రారంభించడం తప్పయితే, ఈరోజు చంద్రబాబు నాయుడు ప్రాజెక్టులోకి నీటిని విడుదల చేయడం కూడా తప్పే కదా? నీటిని విడుదల చేసి ప్రాజెక్టు పూర్తయిందని చెప్పుకోవడం కూడా సమంజసం కాదు కదా?,, అని ప్రశ్నించారు.ప్రాజెక్టులో ఇంకా సుమారు రూ.3 వేల కోట్లకు పైగా పనులు మిగిలి ఉన్నాయని పేర్కొంటూ, వాటిని పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపైనే ఉందన్నారు.గిద్దలూరు ప్రాంతంలోని సొరంగ మార్గమే ఉదాహరణ,,తాను గిద్దలూరు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కాకర్ల వద్ద పశ్చిమ ప్రధాన కాలువకు నీరు చేరేందుకు అవసరమైన సొరంగ మార్గం నిర్మాణానికి చర్యలు చేపట్టామని అన్నా రాంబాబు తెలిపారు. అందుకు సంబంధించిన పనులకు సంబంధించి నిధులు, అనుమతులు, పనుల అప్పగింత వంటి ప్రక్రియలు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించినట్లు చెప్పారు. కొంత మేర పనులు కూడా జరిగాయని పేర్కొన్నారు.అయితే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా సుమారు రెండు, మూడు వేల మీటర్ల పరిధిలో ఉన్న సొరంగ మార్గం పనులను కూడా పూర్తి చేయలేకపోయిందని విమర్శించారు.సొరంగ మార్గం ఒక వైపు కొండ, మరో వైపు కొండ కనిపించే స్థాయిలో పని నిలిచిపోయింది. అలాంటి పనిని కూడా పూర్తి చేయలేకపోయి, మొత్తం వెలిగొండ ప్రాజెక్టును తామే పూర్తి చేశామని చెప్పుకుంటే ప్రజలు నవ్వుకుంటారు, అని అన్నా రాంబాబు వ్యాఖ్యానించారు. నిర్వాసితులకు పూర్తి న్యాయం చేయాలి,,వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు, ఇళ్లు, జీవనాధారాలను త్యాగం చేసిన నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నా రాంబాబు డిమాండ్ చేశారు.ప్రాజెక్టు పరిధిలోని 11 గ్రామాల్లో ఉన్న నిర్వాసిత కుటుంబాల్లో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి పరిహారం చెల్లించాలని కోరారు. పార్టీలు, కులాలు, రాజకీయ అనుబంధాలను పరిగణనలోకి తీసుకోకుండా అర్హతనే ప్రాతిపదికగా తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రాజెక్టు కోసం ప్రజలు చేసిన




త్యాగాలను ప్రభుత్వం గుర్తించాలని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.వెలిగొండ కోసం ప్రజలు తమ భూములు, ఇళ్లు, జీవనాధారాలను త్యాగం చేశారు. వారి త్యాగాలను గుర్తించాలి. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పరిహారం అందించాలి. నిర్వాసితుల జీవితాలతో ఆడుకోవద్దు, అని అన్నా రాంబాబు అన్నారు.గడువు ఇవ్వకుండా ఖాళీ చేయించడం సరికాదు,,నిర్వాసితులను ఇళ్ల నుంచి ఖాళీ చేయించే విషయంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ఆయన కోరారు.పరిహారం చెల్లించిన తర్వాత నిర్వాసితులకు తమ ఇళ్లు, వ్యవసాయ భూములు, ఇతర ఆస్తులను వదిలి వెళ్లేందుకు తగిన సమయం ఇవ్వాల్సి ఉందన్నారు. అయితే సరైన గడువు ఇవ్వకుండానే ఖాళీ చేయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.అధికారులు, పోలీసు సిబ్బంది గ్రామాల్లో తిరుగుతూ ఇళ్లను ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు.వెలిగొండ ప్రాజెక్టు కోసం వాళ్లు తమ జీవితాలను త్యాగం చేశారు. వారి పరిస్థితిని మానవతా దృక్పథంతో అర్థం చేసుకోవాలి. అర్హులైన ప్రతి ఒక్కరికీ పరిహారం చెల్లించి, అవసరమైన సమయం ఇచ్చిన తర్వాతే పునరావాస ప్రక్రియ చేపట్టాలి, అని అన్నా రాంబాబు డిమాండ్ చేశారు.క్రెడిట్ కోసం రాజకీయాలు వద్దు,,వెలిగొండ ప్రాజెక్టు విషయంలో ఎవరు ఎంత పని చేశారన్న దానిపై రాజకీయ వివాదాలు కొనసాగించడం కంటే, మిగిలిన పనులను పూర్తి చేయడంపైనే ప్రభుత్వం దృష్టి పెట్టాలని అన్నా రాంబాబు సూచించారు.మూడు దశాబ్దాలుగా అనేక ప్రభుత్వాలు ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వాములయ్యాయని, ప్రతి ప్రభుత్వం తన వంతు పనులు చేసిందని తెలిపారు.ఎవరు ఎంత పని చేశారన్నది ప్రజలకు తెలుసు. మూడు దశాబ్దాలుగా అనేక ప్రభుత్వాలు వెలిగొండ కోసం పనిచేశాయి. ఒక్కరే మొత్తం ప్రాజెక్టును పూర్తి చేశామని చెప్పుకోవడం వాస్తవం కాదు. ఇప్పటికైనా ఘనత కోసం రాజకీయాలు పక్కనపెట్టి, మిగిలిన పనులను పూర్తి చేయాలి. అదే సమయంలో నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలి,అని అన్నా రాంబాబు అన్నారు.వెలిగొండ ప్రాజెక్టు విషయంలో వాస్తవాలను ప్రజల ముందుంచడంతో పాటు, మిగిలిన పనులకు అవసరమైన నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వెలిగొండపై 'క్రెడిట్ చోరీ'!..

శంకుస్థాపన ఒకరిది.. నిర్మాణం మరొకరిది..
ప్రారంభోత్సవం పేరుతో ఇంకొకరి హడావుడి..

- 37 కి.మీ. టన్నెళ్లలో 31 కి.మీ. తండ్రీకొడుకుల హయాంలోనే పూర్తయ్యాయని వైఎస్సార్‌సీపీ నేతల వెల్లడి..
- అంటే దాదాపు 82 శాతం పనులు వైఎస్సార్, జగన్ ప్రభుత్వాల హయాంలోనే!..
- నిర్వాసితులకు పూర్తి పరిహారం, పునరావాసం కల్పించకుండా ప్రారంభోత్సవాలా?..
- తీగలేరు కెనాల్ పూర్తికాకుండానే రైతులకు నీళ్లు ఎలా?..
- చంద్రబాబుది శిలాఫలకాల రాజకీయమంటూ నేతల తీవ్ర విమర్శలు..



**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 29, (ప్రజా ప్రేరణ) :**

పశ్చిమ ప్రకాశం ప్రజల మూడు దశాబ్దాల కల. కరువు ప్రాంతానికి సాగునీరు. వేలాది కుటుంబాలకు తాగునీటి భరోసా. లక్షలాది ఎకరాలకు సాగునీటి ఆశ. అదే పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు.ఏళ్ల తరబడి ప్రభుత్వాలు మారాయి. ముఖ్యమంత్రులు మారారు. శంకుస్థాపనలు జరిగాయి. హామీలు వచ్చాయి. కానీ ప్రాజెక్టు పనులు మాత్రం ఎన్నో దశాబ్దాల పాటు నత్తనడకన సాగాయి. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాతే వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి స్పష్టమైన దిశ ఏర్పడిందని, రెండు టన్నెళ్ల నిర్మాణానికి నిధులు సమకూర్చి పనులను వేగవంతం చేశారని వైఎస్సార్‌సీపీ నాయకులు చెబుతున్నారు.తర్వాత వైఎస్ జగన్ ప్రభుత్వంలోనూ టన్నెళ్ల నిర్మాణం పెద్ద ఎత్తున కొనసాగిందని, కీలకమైన పనులు పూర్తయ్యాయని వారు గుర్తుచేశారు.ఇప్పుడు అదే వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవాల నేపథ్యంలో రాజకీయ చర్చకు కేంద్రబిందువైంది.“ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం వేరు.. ప్రాజెక్టును నిర్మించడం వేరు. శంకుస్థాపనను చూపించి నిర్మాణం మొత్తం క్రెడిట్ తీసుకోవడం ఎలా?” అంటూ వైఎస్సార్‌సీపీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మార్కాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు వెలిగొండ ప్రాజెక్టు చరిత్ర నుంచి ప్రస్తుత పరిస్థితుల వరకు పలు అంశాలను ప్రస్తావించారు.వెలిగొండ ప్రాజెక్టులో మొత్తం 37 కిలోమీటర్ల టన్నెళ్ల నిర్మాణం ఉందని, అందులో వైఎస్సార్ హయాంలో సుమారు 20 కిలోమీటర్లు, వైఎస్ జగన్ హయాంలో సుమారు 11 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయని మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు వెల్లడించారు.అంటే.. 20 + 11 R 31 కిలోమీ టర్లు.37 కిలోమీటర్లలో 31 కిలోమీటర్లు అంటే సుమారు 82 శాతం.ఈ లెక్కలను ముందుకు తెచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు.. “ఇంత పెద్ద మొత్తంలో పనులు చేసిన ప్రభుత్వాల కృషిని పక్కనపెట్టి, ఇప్పుడు ప్రారంభోత్సవం పేరుతో మొత్తం ఘనతను ఎలా సొంతం చేసుకుంటారు?” అని ప్రశ్నించారు. శంకుస్థాపన తప్ప చేసిందే ముంది?..మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కె.పి. కొండారెడ్డి మాట్లాడుతూ,1996లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని మాజీ ఎమ్మెల్యే కె.పి. కొండారెడ్డి తెలిపారు. అయితే శంకుస్థాపన తర్వాత ప్రాజెక్టు పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదని విమర్శించారు.“చంద్రబాబు వెలిగొండకు శంకుస్థాపన చేయడం తప్ప ప్రాజెక్టు నిర్మాణానికి పెద్దగా చేసిందేమీ లేదు” అని ఆయన అన్నారు.వైఎస్సార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాతే వెలిగొండ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. రెండు టన్నెళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులను వేగవంతం చేశారని చెప్పారు.టన్నెళ్ల నిర్మాణం ప్రారంభమై, పనులు క్షేత్రస్థాయిలో వేగం పుంజుకోవడానికి వైఎస్సార్ ప్రభుత్వ నిర్ణయాలు కీలకంగా పనిచేశాయని కె.పి. కొండారెడ్డి పేర్కొన్నారు.వెలిగొండ చరిత్రను శంకుస్థాపనలతో కాకుండా, వాస్తవంగా జరిగిన నిర్మాణ పనులతో చూడాలని అన్నారు. “శిలాఫలకం ఎవరు వేశారు అన్నది కాదు.. ప్రాజెక్టు కోసం ఎవరు నిధులు ఇచ్చారు, ఎవరి హయాంలో ఎంత పని జరిగింది అన్నదే ముఖ్యం” అని స్పష్టం చేశారు.వైఎస్సార్ పునాది.. జగన్ కీలక పనులు,,బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి..వెలిగొండ ప్రాజెక్టును వైఎస్సార్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు.వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే టన్నెళ్ల పనులకు బలమైన పునాది పడిందన్నారు.ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడానికి నిధులు సమకూర్చడంతో నిర్మాణ పనుల్లో గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు.వైఎస్సార్ హయాంలోనే దాదాపు 70 శాతం పనులు పూర్తయ్యాయని, అనంతరం వైఎస్ జగన్ ప్రభుత్వం మిగిలిన కీలక పనులను పూర్తి చేసిందని బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు.వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో వైఎస్సార్ కుటుంబం చేసిన కృషిని ఎవరూ చెరిపేయలేరన్నారు.“వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాలు చేసిన పనికి చంద్రబాబు ప్రభుత్వం క్రెడిట్ తీసుకోవడం సరికాదు” అని స్పష్టం చేశారు.ప్రాజెక్టు కోసం ఎవరు పనిచేశారన్నది ప్రజలకు తెలుసన్నారు. రాజకీయ ప్రచారంతో వాస్తవాలను మార్చలేరని పేర్కొన్నారు. 37 కిలోమీటర్లలో 31 కిలోమీటర్లు ఎవరివి?.. గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు లెక్కలతో ప్రశ్న,,వెలిగొండ ప్రాజెక్టులో టన్నెళ్ల నిర్మాణానికి సంబంధించిన కీలక లెక్కలను మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు వెల్లడించారు.మొత్తం 37 కిలోమీటర్ల టన్నెళ్ల నిర్మాణం ఉండగా..వైఎస్సార్ హయాంలో సుమారు 20 కిలోమీటర్లు పూర్తి.వైఎస్ జగన్ హయాంలో సుమారు 11 కిలోమీటర్లు పూర్తి. మొత్తం సుమారు 31 కిలోమీటర్లు.అంటే మొత్తం టన్నెళ్లలో సుమారు 82 శాతం పనులు వైఎస్సార్, వైఎస్ జగన్ ప్రభుత్వాల హయాంలోనే పూర్తయ్యాయని అన్నా రాంబాబు తెలిపారు.ఈ లెక్కల ఆధారంగా చంద్రబాబు ప్రభుత్వంపై ఆయన ప్రశ్నలు సంధించారు.“31 కిలోమీటర్ల పనులు చేసిన ప్రభుత్వాల కృషిని పక్కనపెట్టి, ఇప్పుడు మిగిలిన పనులపై ప్రారంభోత్సవం చేసి మొత్తం క్రెడిట్ తీసుకోవడం ఎంతవరకు న్యాయం?” అని ప్రశ్నించారు.వెలిగొండ ప్రాజెక్టు కోసం వేలాది కుటుంబాలు తమ భూములు, ఇళ్లు త్యాగం చేశాయని గుర్తుచేశారు.అలాంటి నిర్వాసితులకు పూర్తి పరిహారం ఇవ్వకుండా, పునరావాసం కల్పించకుండా ప్రాజెక్టు పూర్తయిందని ఎలా చెబుతారని నిలదీశారు.నిర్వాసితులను రోడ్డున పడేస్తారా?,,జంకె వెంకటరెడ్డి ఆగ్రహం,,వెలిగొండ ప్రాజెక్టు కోసం భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యపై మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి తీవ్రంగా స్పందించారు.ప్రాజెక్టు కోసం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు ముందుగా పూర్తి పరిహారం అందించాలని, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు.ఇళ్ల పట్టాలు, పరిహార ప్యాకేజీలు అందించిన తర్వాతే నిర్వాసితులను ఖాళీ చేయించాల్సి ఉందన్నారు.“పరిహారం ఇవ్వకుండా.. పునరావాసం కల్పించ కుండా ఇళ్ల నుంచి ఖాళీ చేయిస్తారా?” అని ప్రశ్నించారు.ఆరు నెలల ముందే నోటీసులు ఇచ్చి, నిర్వాసితులకు ఇవ్వాల్సిన ఇళ్ల పట్టాలు, ప్యాకేజీలు అందించిన తర్వాతే వారిని తరలించాల్సి ఉందన్నారు.అయితే ఆకస్మిక ఆదేశాలతో ఇళ్లను ఖాళీ చేయించే పరిస్థితి ఏర్పడటంతో వృద్ధులు, పిల్లలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.“ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన కుటుంబాల కన్నీళ్లపై ప్రారంభోత్సవాలు నిర్వహించడం ఎందుకు?” అని జంకె వెంకటరెడ్డి ప్రశ్నించారు.ప్రాజెక్టు నిర్మాణం ఎంత ముఖ్యమో, నిర్వాసితులకు న్యాయం చేయడం కూడా అంతే ముఖ్యమన్నారు.శిలాఫలకాల రాజకీయమే!, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ధ్వజం,,చంద్రబాబు రాజకీయ జీవితంలో వెలిగొండకు సంబంధించి శిలాఫలకాలు తప్ప చెప్పుకోదగిన పనులు లేవని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ విమర్శించారు.వెలిగొండ ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్లిన ప్రభుత్వాల కృషిని పక్కనపెట్టి, ఇప్పుడు ప్రారంభోత్సవాల పేరుతో రాజకీయ ప్రచారం చేసుకోవాలని చూడటం సరికాదన్నారు.వైఎస్ జగన్ ప్రభుత్వం టన్నెళ్లను పూర్తి చేసి జాతికి అంకితం చేసిందని తెలిపారు.అయినా కూటమి ప్రభుత్వం ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిస్థాయిలో పూర్తి చేయలేకపోయిందని విమర్శించారు.‘‘అర్హులైన నిర్వాసితులకు పరిహారం చెల్లించకుండా.. పునరావాసం కల్పించకుండా.. ప్రాజెక్టును ఎలా ప్రారంభిస్తారు?” అని తాటిపర్తి చంద్రశేఖర్ ప్రశ్నించారు.ముందుగా పెండింగ్ పనులు పూర్తి చేయాలని, నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తీగలేరు కెనాల్ పరిస్థితి ఏమిటి?,. కేపీ నాగార్జునరెడ్డి ప్రశ్న,,వెలిగొండ ప్రాజెక్టులో ప్రధాన నిర్మాణాలతో పాటు నీటిని ఆయకట్టుకు తీసుకెళ్లే కాలువల పనులు కూడా కీలకమని మాజీ ఎమ్మెల్యే కందుల నాగార్జునరెడ్డి తెలిపారు.“తీగలేరు కెనాల్ పనులు పూర్తికాకుండా వ్యవసాయ భూములకు నీళ్లు ఎలా ఇస్తారు?” అని ప్రశ్నించారు.ప్రాజెక్టులో నీరు అందుబాటులోకి వచ్చినా, దాన్ని రైతుల పొలాలకు తీసుకెళ్లే వ్యవస్థ పూర్తికాకపోతే రైతులకు ప్రయోజనం ఎలా కలుగుతుందని ప్రశ్నించారు.అందువల్ల ప్రధాన ప్రాజెక్టుతో పాటు అనుబంధ కాలువల పనులను కూడా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.వెలిగొండ నిర్వాసితుల కోసం నిర్మించిన భవనాలను ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారని, ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన వారికి మాత్రం న్యాయం జరగడం లేదని విమర్శించారు.వైఎస్సార్ కుటుంబం వెలిగొండ ప్రాజెక్టుకు చేసిన కృషి వల్లే ప్రాజెక్టు ఈ స్థాయికి చేరిందని కందుల నాగార్జునరెడ్డి స్పష్టం చేశారు.వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు, ఇళ్లు కోల్పోతున్న కుటుంబాలకు ముందుగా న్యాయం చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు డిమాండ్ చేశారు.ఇళ్ల పట్టాలు ఇవ్వాలి.అర్హులైన ప్రతి కుటుంబానికి పునరావాస ప్యాకేజీ అందించాలి.అనంతరం మాత్రమే నిర్వాసితులను ఖాళీ చేయించాలని కోరారు.“ప్రాజెక్టు కోసం భూములు తీసుకోవడం ప్రభుత్వ హక్కు అయితే.. నిర్వాసితులకు న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత” అని నాయకులు స్పష్టం చేశారు. ప్రారంభోత్సవం కంటే అసలు పని ముఖ్యం,,వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవాలపై వైఎస్సార్‌సీపీ నాయకులు మరో ప్రశ్నను లేవనెత్తారు.ప్రాజెక్టు నిర్మాణంలో ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులు ఉంటే వాటిని పూర్తి చేయకుండా ప్రారంభోత్సవాలపై ఎందుకు తొందరపడుతున్నారని ప్రశ్నించారు.తీగలేరు కెనాల్ పనులు పూర్తయ్యాయా?, నిర్వాసితులందరికీ పరిహారం అందిందా?, పునరావాసం పూర్తయిందా?,పెండింగ్ నిర్మాణ పనులన్నీ పూర్తయ్యాయా?,రైతుల పొలాలకు నీరు చేరే పూర్తి వ్యవస్థ సిద్ధమైందా?,అన్న అంశాలపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రాజెక్టు నిర్మాణంలో ఎవరి హయాంలో ఎంత పని జరిగిందో ప్రభుత్వ రికార్డులు, నిర్మాణ పురోగతి, నిధుల మంజూరు వివరాలే చెబుతాయని పేర్కొన్నారు. శంకుస్థాపన చేసినంత మాత్రాన ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాదని, ప్రారంభోత్సవం చేసినంత మాత్రాన చరిత్ర మారదని వైఎస్సార్‌సీపీ నాయకులు వ్యాఖ్యానించారు.‘క్రెడిట్’పై లెక్కల యుద్ధం,,వెలిగొండపై ఇప్పుడు రాజకీయంగా ప్రధానంగా వినిపిస్తున్న ప్రశ్న ఒక్కటే..వైఎస్సార్‌సీపీ నేతలు మాత్రం లెక్కలు ముందుకు తెస్తున్నారు.మొత్తం టన్నెళ్లు – 37 కి.మీ.వైఎస్సార్ హయాంలో – సుమారు 20 కి.మీ.జగన్ హయాంలో – సుమారు 11 కి.మీ.తండ్రీకొడుకుల హయాంలో కలిపి – సుమారు 31 కి.మీ.మొత్తం వాటా – సుమారు 82 శాతం.ఈ లెక్కల నేపథ్యంలో.. “వెలిగొండ నిర్మాణంలో కీలకమైన 82 శాతం టన్నెళ్ల పనులు తండ్రీకొడుకుల హయాంలో జరిగితే, ఇప్పుడు మొత్తం క్రెడిట్ చంద్రబాబుదే ఎలా అవుతుంది?” అని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు.ప్రజలకు కావాల్సింది నీరు.. రాజకీయ ప్రచారం కాదు,,మూడు దశాబ్దాలుగా వెలిగొండ కోసం ఎదురుచూస్తున్న పశ్చిమ ప్రకాశం ప్రజలకు కావాల్సింది రాజకీయ క్రెడిట్ కాదని, తమ పొలాలకు నీరు, తమ ఇళ్లకు తాగునీరు అని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు.అందుకే ప్రారంభోత్సవాల హడావుడి కంటే ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యంతో పనిచేసేలా మిగిలిన పనులను పూర్తి చేయాలని కోరారు.నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి, వారికి పూర్తి పరిహారం అందించి, పునరావాసం కల్పించిన తర్వాతే ప్రాజెక్టు ప్రారంభోత్సవాల గురించి మాట్లాడాలని డిమాండ్ చేశారు.త్యాగాలు చేసిన వారిని మరచి.. విజయోత్సవాలా?, వెలిగొండ కోసం భూములు ఇచ్చిన రైతులు, ఇళ్లు కోల్పోతున్న కుటుంబాలు, దశాబ్దాలుగా ప్రాజెక్టు కోసం పోరాడిన ప్రజలు ఉన్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు గుర్తుచేశారు.వారి త్యాగాల ఫలితంగానే ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుందని తెలిపారు.అలాంటి ప్రజలకు న్యాయం చేయకుండా కేవలం ప్రారంభోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం వల్ల ప్రాజెక్టు సమస్యలు పరిష్కారం కావని అన్నారు.ముందు నిర్వాసితులకు న్యాయం చేయండి..పెండింగ్ పనులు పూర్తి చేయండి.. కాలువలు పూర్తి చేయండి.. రైతులకు నీరు అందించండి. ఆ తర్వాత ప్రారంభోత్సవాలు చేసుకోండి, అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చరిత్రను శిలాఫలకాలతో కాదు.. పనులతో రాయాలి,,వెలిగొండ ప్రాజెక్టు చరిత్రలో ఎవరి పాత్ర ఎంత అన్నది భవిష్యత్ తరాలకు తెలియాల్సి ఉందని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు.కె.పి. కొండారెడ్డి శంకుస్థాపన, పనుల చరిత్రను ప్రస్తావించారు.జంకె వెంకటరెడ్డి నిర్వాసితుల సమస్యను ప్రధానంగా లేవనెత్తారు.బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి వైఎస్సార్, జగన్ ప్రభుత్వాల కృషిని వివరించారు.అన్నా రాంబాబు 37 కిలోమీటర్ల టన్నెళ్లలో 31 కిలోమీటర్ల పనుల లెక్కను వెల్లడించారు.తాటిపర్తి చంద్రశేఖర్ శిలాఫలకాల రాజకీయాన్ని ప్రశ్నించారు.కేపీ నాగార్జునరెడ్డి తీగలేరు కెనాల్ పూర్తికాకుండా నీరు ఎలా అందిస్తారంటూ నిలదీశారు.ఆరుగురు నాయకులు వేర్వేరు అంశాలను ప్రస్తావించినా.. వారి ప్రశ్నలన్నీ చివరకు ఒకే అంశం చుట్టూ తిరిగాయి.వెలిగొండ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో పూర్తి చేసి ప్రజలకు నీరు ఇవ్వాలి.నిర్వాసితులకు న్యాయం చేయాలి.గత ప్రభుత్వాల పనులకు రాజకీయంగా క్రెడిట్ తీసుకోవడం కంటే, మిగిలిన పనులను పూర్తి చేయాలి.ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన ప్రజల జీవితాల్లో వెలుగు నింపినప్పుడే వెలిగొండ నిజమైన విజయమని వైఎస్సార్‌సీపీ నాయకులు స్పష్టం చేశారు.



# వెలిగొండ కోసం నిర్వాసితుల త్యాగాలను గుర్తించాలి..

**15 లక్షల మందికి నీళ్లు అందాలంటే నిర్వాసితులకు సంపూర్ణ న్యాయం చేయాలి: కేపీ నాగార్జున రెడ్డి..**

**18 కిలోమీటర్ల పనులు పూర్తి చేసిన వైఎస్సార్ ప్రభుత్వం..**

**ఆరు కిలోమీటర్ల పనులు చేసిన టీడీపీ ప్రభుత్వం..కేపీ నాగార్జున రెడ్డి..**

**నీటి శుద్ధి ప్రాజెక్టుపై గత ప్రభుత్వంలోనే సన్నాహాలు.. క్రెడిట్ కోసం రాజకీయాలు చేయడం సరికాదు..**

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 29, (ప్రజా ప్రేరణ) :**

వెలిగొండ ప్రాజెక్టు ద్వారా లక్షలాది మందికి సాగు, తాగునీరు అందించేందుకు కొందరు నిర్వాసిత కుటుంబాలు తమ పుట్టిన ఊరు, ఇళ్లు, భూములను వదులుకుని త్యాగాలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నేత కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. ప్రాజెక్టు ప్రయోజనం పొందే ప్రజలంతా నిర్వాసితుల త్యాగాలను గుర్తించి, వారికి అన్ని విధాలా న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.ఒక రైతు తన సొంత ఊరిని, పూర్వీకుల నుంచి వచ్చిన భూమిని వదిలి కుటుంబంతో కలిసి మరో ప్రాంతానికి వెళ్లడం ఎంత బాధాకరమో ప్రభుత్వం అర్థం చేసుకోవాలని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు కోసం అనేక కుటుంబాలు ఇలాంటి త్యాగాలు చేస్తున్నాయని, వారిని ఇబ్బందులకు గురిచేస్తూ బలవంతంగా ఖాళీ చేయించడం సరైన పద్ధతి కాదని విమర్శించారు.లక్షలాది మందికి నీరు.. కొందరి త్యాగం,,వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 15 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందని కేపీ నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. లక్షలాది మందికి నీరు అందించేందుకు కొందరు కుటుంబాలు తమ జీవనాధారాలను వదులుకుంటున్నారని అన్నారు.“మనందరి కోసం కొందరు తమ ఇళ్లు, పొలాలు, పుట్టిన ఊళ్లను వదులుకుంటున్నారు. అలాంటి కుటుంబాలు బాధపడుతూ, కన్నీళ్లతో బయటకు వచ్చే పరిస్థితి ఉండకూడదు. వారికి రావాల్సిన ప్రతి ప్రయోజనం, ప్రతి పరిహారం, పునరావాసం, పునరావాస ప్యాకేజీ పూర్తిస్థాయిలో అందించాలి” అని డిమాండ్ చేశారు.నిర్వాసితుల త్యాగాలను కేవలం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా చూడకుండా, వారి భవిష్యత్తుకు ప్రభుత్వం పూర్తి భరోసా కల్పించాలని సూచించారు.18 కిలోమీటర్ల పనులు వైఎస్సార్ హయాంలో,,వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం కీలకంగా వ్యవహరించిందని కేపీ నాగార్జున రెడ్డి తెలిపారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రాజెక్టు పనులకు వేగం వచ్చిందని, సొరంగాల నిర్మాణంలో సుమారు 18 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు.ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన ప్రధాన పనులకు అప్పట్లో ప్రాధాన్యత ఇచ్చారని, వెలిగొండను ముందుకు తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిందని అన్నారు.వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ చరిత్రలో ఈ పనులు అత్యంత కీలకమైనవని, వాటిని విస్మరించి ప్రాజెక్టు మొత్తం చరిత్రను చెప్పడం సరికాదని పేర్కొన్నారు.టీడీపీ హయాంలో ఆరు కిలోమీటర్లు,,2014--19 మధ్య టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో సుమారు ఆరు కిలోమీటర్ల మేర సొరంగం పనులు జరిగాయని కేపీ నాగార్జున రెడ్డి



తెలిపారు.“ఎవరు ఎంత పని చేశారన్నది లెక్కలతో మాట్లాడాలి. ఒక ప్రభుత్వం 18 కిలోమీటర్ల మేర పనులు చేస్తే, మరో ప్రభుత్వం ఆరు కిలోమీటర్ల మేర పనులు చేసింది. ఆ తర్వాత మరో ప్రభుత్వం మిగిలిన పనులను ముందుకు తీసుకెళ్లింది.కాబట్టి మొత్తం ప్రాజెక్టు క్రెడిట్ ఒక్కరే తీసుకోవడం సరికాదు” అని అన్నారు.ప్రాజెక్టులో సొరంగాలతో పాటు ప్రధాన నిర్మాణాలు, కాలువలు, ఇతర అనుబంధ పనులు కూడా ఉన్నాయని, వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్నప్పుడే ఎవరి పాత్ర ఎంత అన్నది స్పష్టమవుతుందని తెలిపారు.జగన్ హయాంలోనూ వేగంగా పనులు,,వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వెలిగొండ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి పెట్టారని కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. కరోనా వంటి ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ పనులను కొనసాగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు.సొరంగాల పనులను ముందుకు తీసుకెళ్లడంతో పాటు ప్రాజెక్టు ద్వారా నీటిని అందించే దిశగా కీలక చర్యలు చేపట్టారని తెలిపారు.“ప్రాజెక్టులో ఎవరు ఏ పని చేశారన్నది ప్రజలకు తెలుసు. గత ప్రభుత్వాలు చేసిన పనులను గుర్తించకుండా, చివరి దశలో జరిగిన పనుల ఆధారంగా మొత్తం ప్రాజెక్టు క్రెడిట్ తీసుకోవడం చరిత్రను వక్రీకరించడమే” అని అన్నారు.నీటి శుద్ధి ప్రాజెక్టుపై గతంలోనే సన్నాహాలు,,వెలిగొండ ద్వారా అందే నీటిని మరింత సమర్థంగా వినియోగించుకునేందుకు నీటి శుద్ధి ప్రాజెక్టు కూడా కీలకమని కేపీ నాగార్జున రెడ్డి తెలిపారు.సుమారు రూ.2,400 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో సాంకేతిక సాధ్యాసాధ్యాల పరిశీలన, టెండర్ల ప్రక్రియ తదితర అంశాలపై చర్యలు తీసుకున్నామని చెప్పారు. అరబిందో ఫార్మా--ఇన్‌ఫ్రా సంబంధిత సంస్థలకు పనులు అప్పగించే దిశగా ప్రక్రియ ముందుకు వెళ్లిందని పేర్కొన్నారు.అయితే ఎన్నికల కారణంగా ఆ సమయంలో పనులు ప్రారంభించే దశలో మార్పులు చోటుచేసుకున్నాయని, అనంతరం ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ



ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగిందని అన్నారు.ప్రాజెక్టు ప్రయోజనం పూర్తిగా ప్రజలకు అందాలి,,వెలిగొండ ద్వారా అందుబాటులోకి వచ్చే నీటిని సమర్థంగా వినియోగించుకోవడం కోసం అనుబంధ పనులన్నీ పూర్తి చేయాల్సిన అవసరం ఉందని కేపీ నాగార్జున రెడ్డి తెలిపారు.పది టీఎంసీల నీటిని ఉపయోగించుకునే విధంగా అవసరమైన మౌలిక సదుపాయాలు, నీటి శుద్ధి వ్యవస్థలు, అనుబంధ పనులను నిరంతర ప్రక్రియగా పూర్తి చేయాలని కోరారు.“వెలిగొండ ప్రాజెక్టు వల్ల లక్షలాది మందికి నీళ్లు అందాలి. అందుకు అవసరమైన ప్రతి అనుబంధ పనిని పూర్తి చేయాలి. కేవలం ఒక పని పూర్తిచేసి మొత్తం ప్రాజెక్టు పూర్తయిందని చెప్పుకోవడం వల్ల ప్రజలకు ప్రయోజనం ఉండదు” అని అన్నారు.22 ఏళ్ల ప్రాజెక్టులో ఎవరు ఎంత చేశారు?,,వెలిగొండ ప్రాజెక్టు చరిత్రను పరిశీలిస్తే అనేక ప్రభుత్వాలు తమ వంతుగా పనులు చేపట్టాయని కేపీ నాగార్జున రెడ్డి పేర్కొన్నారు.“వెలిగొండ ప్రాజెక్టు కోసం దాదాపు 22 ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇందులో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేశాయి. గతంలో ఎవరు ఎంత పని చేశారు? ఆ తర్వాతి ప్రభుత్వాలు ఎంత పని చేశాయి? అన్నది ప్రజల ముందు ఉన్న వాస్తవం. కాబట్టి క్రెడిట్ కోసం చరిత్రను మార్చే ప్రయత్నం చేయకూడదు” అని అన్నారు.వెలిగొండ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన సొరంగాలు, ప్రధాన నిర్మాణాలు, కాలువలు, ఇతర అనుబంధ నిర్మాణాలు, నిర్వాసితుల పునరావాసం వంటి అన్ని అంశాలను కలిపి చూడాల్సి ఉందన్నారు.1996 నుంచి ఇప్పటివరకు వెలిగొండ ప్రాజెక్టు కోసం ఏ ప్రభుత్వం ఎంత నిధులు కేటాయించింది, ఎంత ఖర్చు చేసింది, ఏ సమయంలో ఎన్ని పనులు చేపట్టింది, ఎంత మేర పనులు పూర్తయ్యాయనే పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రజల ముందుంచాలని కేపీ నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు.18 కిలోమీటర్ల పనులు ఎప్పుడు జరిగాయి, ఆ తర్వాత ఆరు కిలోమీటర్ల పనులు ఎప్పుడు పూర్తయ్యాయి, అనంతరం జరిగిన పనులు ఏమిటి, ప్రస్తుతం



ఎంత పని మిగిలి ఉందనే వివరాలను అధికారిక లెక్కలతో వెల్లడించాలని కోరారు.“వెలిగొండ ప్రాజెక్టు చరిత్రను ప్రజల ముందు ఉంచాలి. ఎవరు ఎంత పని చేశారో అధికారిక లెక్కలతో చెప్పాలి. అప్పుడు వాస్తవాలు ప్రజలకే అర్థమవుతాయి. రాజకీయ విమర్శలు, ఆరోపణల కంటే ప్రభుత్వ పత్రాలు, పనుల వివరాలే నిజానికి ఆధారం” అని అన్నారు.మళ్లీ ప్రారంభోత్సవాల పేరుతో రాజకీయాలు వద్దు,,ఇప్పటికే పూర్తయిన పనులను మరోసారి ప్రారంభోత్సవాల పేరుతో రాజకీయ ప్రచారానికి ఉపయోగించడం సరికాదని కేపీ నాగార్జున రెడ్డి విమర్శించారు.ప్రాజెక్టులో ఇంకా మిగిలిన పనులను పూర్తి చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉండాలని అన్నారు. ప్రజలకు నీళ్లు అందించడంతో పాటు, ప్రాజెక్టు కోసం తమ భూములను త్యాగం చేసిన నిర్వాసిత కుటుంబాలకు కూడా సంపూర్ణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.“వెలిగొండ నీళ్లు 15 లక్షల మందికి అందాలని అందరూ కోరుకుంటున్నారు. కానీ ఆ నీళ్ల కోసం తమ జీవితాలను త్యాగం చేసిన కుటుంబాలు మాత్రం కన్నీళ్లతో బయటకు వెళ్లే పరిస్థితి ఉండకూడదు. ప్రజలకు నీరు అందించడం ఎంత ముఖ్యమో, నిర్వాసితులకు న్యాయం చేయడం కూడా అంతే ముఖ్యం” అని కేపీ నాగార్జున రెడ్డి స్పష్టం చేశారు.నిర్వాసితులకు ముందుగా న్యాయం చేయాలి,,వెలిగొండ ప్రాజెక్టు కోసం తమ భూములు, ఇళ్లు, జీవనాధారాలను కోల్పోతున్న నిర్వాసితులకు ప్రభుత్వం ముందుగా పూర్తి పరిహారం, పునరావాస ప్రయోజనాలు అందించాలని కేపీ నాగార్జున రెడ్డి కోరారు.నిర్వాసితులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించకుండా కేవలం ప్రాజెక్టు పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకోవడం సరికాదన్నారు. పునరావాస కాలనీల్లో ఇళ్లు, తాగునీరు, విద్యుత్, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలను కల్పించిన తర్వాతే వారిని తరలించే ప్రక్రియ చేపట్టాలని సూచించారు.ప్రాజెక్టు కోసం తమ పూర్వీకుల భూములను వదులుకుంటున్న కుటుంబాలకు గౌరవప్రదమైన జీవితం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పరిహారం విషయంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.క్రెడిట్ కాదు.. ప్రజల ప్రయోజనమే ముఖ్యం,,వెలిగొండ ప్రాజెక్టు విషయంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు పరస్పరం ఆరోపణలు చేసుకోవడం కంటే ప్రాజెక్టు పూర్తి చేసి ప్రజలకు నీరు అందించడంపైనే దృష్టి పెట్టాలని కేపీ నాగార్జున రెడ్డి సూచించారు.“వెలిగొండ ప్రాజెక్టు ఎవరి సొత్తు కాదు. ఇది ప్రజల ప్రాజెక్టు. దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న ప్రాజెక్టు. రైతులు, నిర్వాసితులు చేసిన త్యాగాల ఫలితంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంది.



# వెలిగొండ బాబుది కాదు.. తీగలేరు కాలువ పూర్తి చేయకుండా నీళ్లెలా ఇస్తారు?..

**శంకుస్థాపనలు చేసి పూర్తి చేసిన ప్రాజెక్టు చంద్రబాబుకు ఒక్కటైనా ఉందా?..**

**నిర్వాసితులకు ఇళ్లు, పరిహారం ఇవ్వకుండా వెలిగొండను జాతికి అంకితం చేయడమేంటి?..**

**తప్పుడు ప్రచారంతో ప్రజలను మభ్యపెడుతున్నారు..**

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్..**

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 29, (ప్రజా ప్రేరణ) :**

వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గతంలో తాను శంకుస్థాపన చేసి పూర్తి చేసిన ప్రాజెక్టు ఏదైనా ఉందా అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ప్రశ్నించారు. వెలిగొండ ప్రాజెక్టు చంద్రబాబునాయుడిది కాదని, ఆయన పార్టీ తెలుగుదేశం పార్టీది కూడా కాదని స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు వెనుక దశాబ్దాల ప్రజా పోరాటం, అనేక మంది నాయకుల కృషి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జరిగిన కీలకమైన పనులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి ఉన్నాయని పేర్కొన్నారు.మార్కాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ, కేవలం శంకుస్థాపనలు చేయడం, శిలాఫలకాలు వేయడం తప్ప ప్రాజెక్టులను పూర్తి చేసిన ఘనత చంద్రబాబుకు లేదని విమర్శించారు. ఇప్పుడు వెలిగొండ ప్రాజెక్టును తానే పూర్తి చేశానంటూ ప్రచారం చేసుకోవడం రాజకీయ స్వార్థంతో కూడుకున్న వ్యవహారమని మండిపడ్డారు.తీగలేరు కాలువ పరిస్థితి ఏమిటి?,,వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీరు అందాల్సిన ప్రాంతాల్లో సాగునీటి పంపిణీకి అవసరమైన కాలువల పరిస్థితిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా తీగలేరు కాలువలో కనీసం తట్టెడు మట్టి అయినా చంద్రబాబు తీశారా అని ప్రశ్నించారు.తీగలేరు కాలువ ద్వారా సుమారు 62 వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉండగా, కాలువను పూర్తిస్థాయిలో పూర్తి చేయకుండా వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశామని చెప్పడం వల్ల ప్రయోజనం ఏమిటని నిలదీశారు. కాలువలు పూర్తికాకుండా ప్రాజెక్టులోకి నీరు వచ్చినా, ఆ నీటిని వ్యవసాయ భూములకు ఎలా తరలిస్తారని ప్రశ్నించారు.ప్రాజెక్టును ప్రారంభించడం మాత్రమే కాకుండా, దాని ద్వారా నీరు అందాల్సిన ప్రతి ఎకరాకు నీరు చేరేలా పంపిణీ వ్యవస్థను పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఒకవైపు ప్రాజెక్టును జాతికి అంకితం చేశామని ప్రచారం చేసుకుంటూ, మరోవైపు కీలకమైన కాలువ పనులను పూర్తి చేయకపోవడం ప్రజలను మభ్యపెట్టడమేనని ఆరోపించారు.నిర్వాసితుల సమస్యలు పరిష్కరించారా?,,వెలిగొండ ప్రాజెక్టు కోసం త్యాగాలు చేసిన నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఆరోపించారు. గొట్టిపడియా, సుంకేసుల, గుండంచర్ల గ్రామాలకు చెందిన నిర్వాసితులకు ఇప్పటికీ ఇంటి పట్టాలు ఇవ్వలేదని పేర్కొన్నారు.నిర్వాసితులకు పునరావాసం, పునరావాస పరిహారం, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా ప్రాజెక్టును జాతికి అంకితం చేయడం ఏ విధమైన న్యాయమని ప్రశ్నించారు. తమ ఇళ్లు, భూములు వదులుకుని ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన కుటుంబాల జీవితాలను ముందుగా చక్కదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్మించిన పాఠశాలలో కలెక్టర్ భవనం,,వెలిగొండ నిర్వాసితుల కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన పాఠశాల భవనాన్ని కూడా ప్రస్తుత కూటమి ప్రభుత్వం వినియోగించుకుంటోందని చంద్రశేఖర్ విమర్శించారు. నిర్వాసితుల పిల్లల కోసం నిర్మించిన పాఠశాల భవనంలో కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు చేయడం ప్రభుత్వ వైఖరికి నిదర్శనమని అన్నారు.ప్రజల కోసం నిర్మించిన భవనాలను ప్రజల అవసరాలకు వినియోగించకుండా, నిర్వాసితుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. వెలిగొండ ప్రాజెక్టు కోసం భూములు, ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు న్యాయం చేసిన తర్వాతే ప్రాజెక్టు విజయంపై మాట్లాడాలని సూచించారు.వెలిగొండపై తప్పుడు ప్రచారం ఆపాలి,,వెలిగొండ ప్రాజెక్టు చరిత్రను వక్రీకరించి, మొత్తం ప్రాజెక్టు తమ ప్రభుత్వ హయాంలోనే పూర్తయిందన్న విధంగా ప్రచారం చేయడం సరికాదని ఎమ్మెల్యే చంద్రశేఖర్ అన్నారు. ప్రాజెక్టు కోసం ఏ ప్రభుత్వాలు ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నాయి, ఎప్పుడు పనులు జరిగాయి, ఎంత నిధులు ఖర్చు చేశారు అనే అంశాలను ప్రజల ముందు వాస్తవాలతో వెల్లడించాలని డిమాండ్ చేశారు.వెలిగొండ ప్రాజెక్టు ద్వారా పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి సాగునీరు, తాగునీరు అందాలన్నది దశాబ్దాలుగా ప్రజల ఆకాంక్ష అని తెలిపారు. ఆ ఆకాంక్ష నెరవేరేలా మిగిలిన పనులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.



PRAJA PRERANA ,APTEL/26/A3850,Registration Number TELUGU DAILYKUNDURU SRINIVASA REDDY Publisher 9000449821 D NO 1-145-B, NOORANI MASEED, RTC BUS STATION BACK SIDE, PRAKASAM, ANDHRA Address PRADESH - 523316.D NO 1-145-B, NOORANI MASEED, RTC BUS STATION BACK SIDE, MARKAPUR,Place of Publication PRAKASAM, ANDHRA PRADESH - 523316.MADDINENI NAGESWARA RAOP rinter BUILD-ING NO. 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. Address : SUNDAY PRINTING PRESS Printing Press (Name & Address) DOOR NO 1-94, KONETI BAZAR, PRAKASAM, ANDHRA PRADESH - 523316. KUNDURU SRINIVASA REDDY Owner D NO 1-145-B, NOORANI MASEED, RTC BUS STATION BACK SIDE, PRAKASAM, ANDHRAPRDESH